నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023
HYDERABAD
పేజీలు : 16
PAGES



ఎల్బీ నగర్‌లో జరిగిన రోడ్ షోలో ప్రసంగిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు



ఉప్పల్ చౌరస్తాలో సోమవారం జరిగిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు హాజరైన అశేష జనవాహిని

# తొలి ఏడాది నుంచే జాబ్ క్యాలెండర్

టీఎస్‌పీఎస్సీని పూర్తి ప్రక్షాళన చేస్తాం

శాశ్వత ఉద్యోగులతో బోర్డు బలోపేతం

- ఔట్‌సోర్సింగ్ సిబ్బందితోనే ఇబ్బందులు
- వెయ్యి కోట్లతో వరద నియంత్రణ వ్యవస్థ
- వెయ్యి పడకలతో సూపర్ స్పెషాలిటీ దవాఖాన
- ఈసీఐఎల్, పెద్ద అంబర్‌పేట వరకు మెట్రో విస్తరణ
- ఈస్ట్ హైదరాబాద్‌కూ ఐటీ కంపెనీలు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో రోడ్ షోలు

సెంటర్ స్ప్రెడ్‌లో.. 7



**బీఆర్‌ఎస్ ప్రభుత్వం గెలిచిన** తొలి ఏడాది నుంచే టీఎస్‌పీఎస్సీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చేసిన ఇబ్బందుల వల్లే నియామకాల్లో జాప్యం జరిగిందని, బోర్డును పూర్తి స్థాయి ప్రక్షాళనతో పాటు శాశ్వత ఉద్యోగులతో బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. శనివారం ఉప్పల్, ఎల్బీ నగర్ నియోజకవర్గాల్లో జరిగిన రోడ్ షోలలో పాల్గొన్న మంత్రి కేటీఆర్, కార్నర్ మీటింగ్‌లలో మాట్లాడారు. హైదరాబాద్‌లో మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు మెట్రోరైలును ఈసీఐఎల్, పెద్ద అంబర్‌పేట వరకు విస్తరిస్తామని చెప్పారు. రూ. 1000 కోట్లతో వరద నియంత్రణ వ్యవస్థను పటిష్టం చేసుకున్నామని, అలాగే కొత్తపేటలో వెయ్యి పడకలతో సూపర్ స్పెషాలిటీ దవాఖానను నిర్మిస్తున్నట్లు చెప్పారు. మూసీ సుందరీకరణతో ప్రజలకు మెరుగైన సదుపాయాలతో పాటు, ఈస్ట్ హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలను ఏర్పాటు చేస్తామన్నారు. స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వం కోసం వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. మంత్రి కేటీఆర్ రోడ్ షోలకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు.



పరేడ్ మైదానంలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత తదితరులు

16

# పరేడ్ గ్రౌండ్స్‌లో 25న సీఎం సభ

- మూడోసారి అధికారం బీఆర్‌ఎస్‌దే.. హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్
- మంత్రి తలసాని శ్రీనివాస్.. పరేడ్ మైదానంలో సభాస్థలి పరిశీలన



ఆటోలకు ఫిట్‌నెస్, పర్మిట్ ఫీజులు మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇవ్వడంతో హైటెక్‌సిటీ వద్ద సోమవారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, ఆటో డ్రైవర్లు తదితరులు - సిటీబ్యూరో, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)

# ఆటోడ్రైవర్ల ఆనందం

- ఆటోలకు ఫిట్‌నెస్, పర్మిట్ ఫీజుల రద్దు ప్రకటనపై హర్షం
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం